మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

గురువారం 21 డిసెంబరు 2023 పేజీలు 8

# పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం చేయాలి

## - రాష్ట్ర ఎన్నికల అధికారి వికాస్ రాజ్



**గద్వాల మేజర్ న్యూస్:** రానున్న పార్లమెంట్ ఎన్నికలకు ఓటర్ జాబితా తయారీ తో పాటు ఎన్నికల నిర్వహణకు పకడ్బందీగా సర్వం సిద్ధం చేయాలని రాష్ట్ర ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. బుధవారం అదనపు కలెక్టర్లు లతో పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టరేట్ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్‌లో మిగతా 2లో

# కలకలం

- బిఆర్ఎస్‌నుండి గోడదూకేందుకు సమాలోచనలు
- కాంగ్రెస్ కార్యకర్తల్లో ఆందోళన
- జంప్‌జిలానీలకు స్థానంలేదు
- కష్టపడ్డ కార్యకర్తలే ముఖ్యం
- ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి, ఎమ్మెల్సీదామెదర్‌రెడ్డి క్లారిటీ



**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మేజర్‌న్యూస్:** నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలో అధికార కాంగ్రెస్‌లోకి వచ్చేందుకు బిఆర్ఎస్‌కు చెందిన పలువురునేతలు యత్నిస్తున్నారన్న ప్రచారంతో కాంగ్రెస్ కార్యకర్తల్లో కలకలం ప్రారంభమైంది. అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌కు కొద్దిరోజుల ముందే నాగర్‌కర్నూల్ మున్సిపాలిటీకి చెందిన కొందరు కౌన్సిలర్‌లు బిఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరేందుకు ముహూర్తం నిశ్చయించుకున్నప్పటికి మాజీ అధికారపార్టీనేతలు వారికి నచ్చచెప్పి తిరిగి అధికారం తమదే నంటూ నమ్మబలికి పార్టీ మారకుండా అడ్డుకట్ట వేశారు.ఏతే మాజీ ఎమ్మెల్యే వైఖరితో విసిగి ఉన్న కొందరు పార్టీకి చెందిన నేతలు కౌన్సిలర్లు పరోక్షంగా కాంగ్రెస్‌కు అంతర్గతంగా మద్దతు పల్కినట్టు సమాచారం. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ నాగర్‌కర్నూల్‌లో విజయం సాధించడం ,రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పాటుచేయడంతో దశాబ్ద కాలంగా అధికారం వెలగబెట్టిన కొందరికి ఇబ్బందికరంగా మారింది. తిరిగి తమ పైరవీలు దోపిడీలు కొనసాగించేందుకు ఎలాగైనా కాంగ్రెస్‌లో చేరేందుకు సిద్ధమయినట్లు ప్రచారంజరుగుతుంది. ఒక్క నాగర్‌కర్నూల్ మున్సిపాలిటీలోనే గాక నియోజకవర్గంలోని పలు గ్రామాలలోకూడా ఇదే పరిస్థితి నెలకొన్నట్లు వార్తలు వస్తున్నాయి. దీంతో కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తల్లో కలకలం రేగింది. దశాబ్ద కాలంగా బిఆర్ఎస్‌నేతల దౌర్జన్యాలను ఎదురిస్తూ ఎన్నో కష్ట నష్టాలకు ఓర్చుకుని పార్టీని గెలిపించుకున్నామని ఈపరిస్థితుల్లో తిరిగి అదే దౌర్జన్యకారులు పార్టీలో చేరి తమపై పెత్తనంచేస్తే ఎలా అంటూ ఆందోళనకు గురవుతున్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీకి పనిచేసిన వారికి తప్ప అవసరాలకోసం వచ్చే వారిని పార్టీలో చేంర్చుకోవద్దంటూ కాంగ్రెస్‌పార్టీ గ్రూపుల్లో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు విజ్ఞప్తులు వస్తూనే ఉన్నాయి. ఎన్నికల ఫలితాలు వచ్చికేవలం పక్షం రోజులే కావడం, ప్రభుత్వఏర్పాటు, అసెంబ్లీ సమావేశాలు, సన్మానాలు తదితర కార్యక్రమాలలో బిజిబిజీగాఉన్న ఎమ్మెల్యే ఎమ్మెల్సీలు ఆ హడావిడినుండి తేరుకోనేలేదు. కొత్తగాచేరే వారి విషయంగానీ చేర్చుకునే అంశంగానీ ఇప్పటివరకు ఆలోచన చేసే సమయం లభించకపోయినా తమతో ఆ భయాందోళనలు వ్యక్తంచేస్తున్న కార్యకర్తలకు మాత్రం అలాంటిదేమీ లేదంటూ నచ్చజెప్పడంతో పరిస్థితి సద్దుమణిగింది.

### మున్సిపల్ కౌన్సిలర్‌ల చేరికల వార్తలతో..

నాగర్‌కర్నూల్ మున్సిపాలిటీకి సంబందించిన పలువురు బిఆర్ఎస్ కౌన్సిలర్‌లు సమావేశమయ్యారని కాంగ్రెస్‌లోచేరేందుకు నిర్ణయించుకున్నట్లు తిరిగి మంగళవారం వాట్సాప్ గ్రూపుల్లో వచ్చిన మెస్సేజ్‌లతో తిరిగి జంప్‌జిలానీల అంశం మరోసారి తీవ్ర చర్చనీయాంశంగా మారింది. మిగతా 2లో

# ప్రభుత్వ స్కూల.. బర్రెల స్కూల..

- అనేకమార్లు ఎంఈఓ కు ఫిర్యాదు చేసిన పట్టించుకోని అధికారి
- విద్యార్థులు పాఠశాలకు వెళ్లాలంటే బింబలు ఎత్తుతున్న దృశ్యం
- వీటిపై ఎంఈఓ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు




**అలంపూర్ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లాలోని అలంపూర్ మండల పరిధిలోని తుంగభద్ర నది అవతలి గ్రామాలైన రేలంపాడు గ్రామంలో మండల ప్రాథమిక పాఠశాల ప్రాంతంలో చదువుకోవాల్సిన విద్యార్థులు ఉదయం ప్రార్థన నిర్వహించాల్సిన ఉపాధ్యాయులు విద్యార్థులకు ప్రార్ధన నిర్వహించకుండా ఆ గ్రామానికి చెందిన ఓ ప్రజా ప్రతినిధి తన బర్రెలను గొర్రెలను నిలబెట్టి ఉపాధ్యాయులచే ప్రార్థన నిర్వహిస్తున్నారు అనే ఆరోపణలు దండిగా మిగతా 2లో

# హడలెత్తిస్తున్న వరుస దొంగతనాలు

## - నిద్రమత్తులో పోలీసులు




మిడ్జిల్ మేజర్ న్యూస్ : మండల కేంద్రంతో పాటు గ్రామాలలో వరుస దొంగతనాలతో మండల ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు సుమారు నెలరోజుల నుండి వరుస చోరీలు జరుగుతుండడంతో మిడ్జిల్ మండల ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు మిడ్జిల్ ప్రాంతంలో పోలీసులు ప్రజలకు రక్షణ కల్పించేలా దోపిడి దొంగతనాలు అరికట్టేందుకు విరివిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించారు మిడ్జిల్ లో సుమారు గతంలో 20 వరకు సీసీ కెమెరాలు అప్పట్లో పోలీసులు పెట్టిన విషయం తెలిసింది కానీ ప్రస్తుతం విచ్చలవిడిగా వరుస దొంగతనాలు తాళం వేసిన ఇండ్లను అదేవిధంగా మంగళవారం రాత్రి మండల కేంద్రంలోని ఎల్లికంటి పరుశురాములు మద్ది వెంకటరెడ్డి కావాలి మన్యం గ్రామపంచాయతీ ట్రాక్టర్ బ్యాటరీలను టార్గెట్గా చేస్తూ దొంగతనాలకు గుర్తు తెలియని దుండగులు చోరీలకు గురవుతున్న సదరు దొంగలను పట్టుకోవడంలో మిడ్జిల్ పోలీసులు విఫలమవుతున్నారని విమర్శలు జోరుగా వెల్లి వెతుకుతున్నాయి. వ్యాపార సదుపాయాల గృహాల యజమానులు బిగించుకున్న సిసి కెమెరాలు అధికం ఇంత సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులో ఉన్న మిడ్జిల్ పోలీస్ అధికారులు మాత్రం దొంగలను పట్టుకుని దొంగతనాలు నివారించడంలో విఫలమవుతుండడంతో యధావిధిగా మిడ్జిల్ లో చోరీలు జరుగుతున్నాయి దీంతో మిడ్జిల్లో జరుగుతున్న దొంగతనాలకు సంబంధించిన దొంగలను పట్టుకొని మిడ్జిల్ ప్రాంత ప్రజలకు పోలీసులు భరోసా కనిపించాల్సిన అవసరం ఎంతైనా ఉంది ఇప్పటికైనా మిడ్జిల్ ప్రాంత పోలీసులు సవాల్ గా మారిన దొంగలను పట్టుకునేందుకు తమ పోలీస్ సిబ్బంది ద్వారా రాత్రి వేళల్లో గస్తీ నిర్వహించాలని మిడ్జిల్ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

## ఆస్పత్రులు, స్కానింగ్ సెంటర్లపై..

# నిఘా పెంచాలి

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్:** జిల్లాలోని ఆసుపత్రులు, స్కానింగ్ సెంటర్లపై నిగా పెంచాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. బుధవారం జిల్లా ఐడిఓసి కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో బేటి బచావో బేటి పడావో, పీసీపీఎన్‌డీటీ యాక్ట్ పై జిల్లా వైద్య అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని ఆసుపత్రులు, స్కానింగ్ సెంటర్లపై క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించాలని జిల్లా వైద్య అధికారులను ఆదేశించారు. లింగ నిర్ధారణ పరీక్షలు నేరం, అబార్షన్ లకు పాల్పడేవారికీ, ప్రోత్సహించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశా రు. జిల్లాలో స్కానింగ్ సెంటర్, అక్రమంగా, అభార్షన్స్ నిర్వహిస్తున్న ఆసుపత్రులపై నిఘా పెంచలన్నారు. నిబంధనలకులోబడి లేని ఆసుపత్రులు, స్కానింగ్ సెంటర్లపై చర్యలు తీసుకోవాలన్నారు. మహిళా సమాఖ్య సభ్యులతో పీసీపీఎన్‌డీటీ యాక్ట్ (గర్భస్థ పూర్వ లింగ నిర్ధారణ) చట్టం పై అవగాహనా కల్పించాలన్నారు. గ్రామాల్లో కళాజాతారా బృందలాను ఉపయోగించు కొని అవగాహనా కార్యక్రమాలు చేయాలన్నారు. అబ్బాయి లకు దీటుగా అమ్మాయిలు అన్ని రంగాలలో విద్య, ఉపాధి లో ముందు ఉన్నారని, అమ్మాయిలు అంటే వివక్ష ఉండరాదన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత గాంగ్వర్, జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ . జయచంద్ర, మోహన్, డీఎంహేచ్ఓ శ్రీనివాసులు,ఐఎంఏ . ప్రసిడెంట్, జిల్లా వైద్య అధికారులు తదితరులు పాల్గొన్నారు..

# పార్లమెంట్ ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధం చేయాలి

(మొదటి పేజీ తరువాయి)

అదనపు కలెక్టర్లు అపూర్వ్ చౌహాన్ , చీర్ల శ్రీనివాస్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల అధికారి మాట్లాడుతూ మరి కొద్ది రోజుల్లో పార్లమెంటు ఎన్నికలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికలకు సంబంధించి ఫార్మ్స్ 6, 7, 8 పెండింగ్ ఉన్న వాటిని పూర్తి చేయాలనీ, ఎన్నికల ఓటర్ల జాబితా నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని తెలిపారు. జాబితాలో తప్పులు లేకుండా చూడాలన్నారు. 18 సంవత్సరాలు వయస్సు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు అయ్యే విధంగా చూడాలన్నారు. దీని కోసం అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, మార్పులు చేర్పులు చిరునామా మారిన వారు చేసుకున్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్సులో అన్ని మండలాల్లో తహసిల్దార్లు, సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మార్చాల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకురాలు నామని కమలమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. బుధవారం మార్చాల గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పార్థివ దేహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు, అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి పదివేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు, అదేవిధంగా గత వారం రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన పెరుమళ్ల సాయమ్మ, అనారోగ్యంతో మృతి చెందిన కిషోర్ ల కుటుంబ సభ్యులను పరామర్శించారు, ఒక్కో కుటుంబానికి 5వేల చొప్పున 10వేల ఆర్థిక సాయం అందించారు, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న మాజీ సింగిల్ విండో అధ్యక్షులు సంకాపురం రాముడు





**ఐజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల్ జిల్లా అయిజ మండలం వెంకటాపురం గ్రామంలో క్రిస్మస్ పండుగ సందర్భంగా వెంకటాపురం యూత్ ఆధ్వర్యంలో వికెపి ప్రీమియర్ లీగ్ ను అయిజ మండల సింగిల్ విండో మాజీ అధ్యక్షులు సంకాపురం రాముడు ప్రారంభోత్సవం చేశారు. యువత చదువుతో పాటు క్రీడలోను రాణించాలని అందుకు వారి తల్లితండ్రులు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కుమారుడు, తిమ్మప్ప వివిధ గ్రామాల సర్పంచ్లు, ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు,మాజీ ప్రజాప్రతినిధులు రాముడన్న సైన్యం సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# కలకలం

(మొదటి పేజీ తరువాయి)

ఎక్కడచూసినా అదే టాక్ వినిపించడంతో తిరిగి స్థానిక కాంగ్రెస్ కార్యకర్తల్లోఆందోళన వ్యక్త మయింది.ఇక ఏకంగా ఓ జంప్ జిలానీ సతీమణికి మున్సిపల్ చైర్మన్ పదవి ఇస్తామని హామీ లభించినట్లుకూడా ప్రచారం జరుగుతుంది. ఐతే ఇందులో వాస్తవాలు ఎలా ఉన్నా పార్టీకి నిస్వార్ధంగా కష్టపడి పనిచేసిన కాంగ్రెస్ కార్యడర్ లో కొంత గందరగోళం సృష్టించేందుకు పథకం ప్రకారం బిఆర్ఎస్ పార్టీనేతలు ఈ ప్రచారానికి ఒడిగడుతున్నారన్న వాదన కూడా వినిపిస్తున్నది. కాంగ్రెస్‌లో చేరబోతున్నారంటూ ప్రచారంలో ఉన్న పేర్లకుసంబందిచి ఈ ఎన్నికల్లో చేసిన నిర్వాకం ప్రజల్లో వారికి ఉన్న పేరు ఇతరఅంశాలు స్థానిక ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు తెలిసినందున వారిని ఎలాంటి పరిస్థితుల్లో పార్టీలోకి రానివ్వరన్న వాదనలు కూడా ఉన్నాయి.ఐతే ఇక్కడ ముఖం చెల్లని కొందరు పక్క నియోజకవర్గాల నేతలతో ఉన్న సఖ్యతతో గోడదూకేందుకు మార్గం సుగమం చేసుకుంటున్నారన్న వాదన కూడా వినిపిస్తున్నది. నాగర్‌కర్నూల్ మున్సిపల్ కౌన్సిల్‌లో 24వార్డులు ఉండగా ప్రస్తుతం కాంగ్రెస్ బలం7గా ఉండగా బిఆర్ఎస్‌కు 17మంది కౌన్సిలర్‌లు ఉన్నారు. గోడ దూకేందుకు 7గురు బిఆర్ఎస్ కౌన్సిలర్‌లు సిద్దంగా ఉన్నట్లు ప్రచారం జరుగుతుంది. దీంతో కాంగ్రెస్ బలం 14కు చేరనుంది. ఎమ్మెల్యే,ఎమ్మెల్సీ ఓట్లు కలుపు కుంటే కాంగ్రెస్ బలం 16అవుతుంది. మున్సిపల్ చైర్మన్ పదవి సులభంగా కాంగ్రెస్ హస్త గతం అవుతుందన్న లెక్కలుసైతం జంప్‌జిలానీలు ప్రచారం చేస్తున్నారు.ఐతే ఇప్పటికిప్పుడు మున్సిపాలిటీని చేజిక్కించుకోవాలన్న ఆలోచనలో కాంగ్రెస్‌పార్టీ లేనట్లు తెలుస్తుంది. మున్సిపాలిటీలో చేసిన అప్పులు, తప్పుల లెక్క తేల్చి ప్రజల ముందు ఉంచేందుకే నిర్ణయించుకున్నట్లు కూడా తెలుస్తుంది.

**కష్టపడి పనిచేసిన కార్యకర్తలే మాకు ముఖ్యం..**

నాగర్‌కర్నూల్ మున్సిపల్ కౌన్సిలర్‌లతోపాటు నియోజకవర్గంలోని వివిధ మండలాల్లో బిఆర్ఎస్ నేతలు కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేర్చుకున్నట్లు వస్తున్న వార్తలను ఎమ్మెల్యే డా.రాజేష్‌రెడ్డి, ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డిలు ఖండించారు. ఎన్నో సంవత్సరాలు కష్టనష్టాలకు ఓర్చితామే అభ్యర్థిగా ఎన్నికలబరిలో స్వచ్ఛందంగా కసితో పోరాడి గెలిపించిన ఏ ఒక్క కార్యకర్తను తాము వదులుకోబోమని స్పష్టం చేశారు. రాజకీయ అవసరాలకన్నా పార్టీ కార్యకర్తలే తమకుముఖ్యమని ఈ విషయంలో ఏ ఒక్క కాంగ్రెస్ కార్యకర్త నాయకులు అనుమానలకు తావివ్వవద్దని అసెంబ్లీ సమావేశాలు ముగియగానే ప్రతి గ్రామానికి వచ్చి కార్యకర్తలు ప్రజలను కలవడం జరుగుతుందని అన్నారు. సామాజిక మాద్యమాలలో వచ్చే వార్తలను పరిగణలోకి తీసుకుని ఆందోళన చెందవద్దన్నారు.

# ప్రభుత్వ స్కూల.. బర్రెల స్కూల..

(మొదటి పేజీ తరువాయి)



వెల్లువెత్తుతున్నాయి. గ్రామంలో పేద విద్యార్థుల కొరకు ప్రభుత్వం ఉపాధ్యాయులకు లక్షలాది రూపాయలను జీతాలు ఇచ్చి పాటలు నేర్పించాల్సిన బాధ్యత నెరవేర్చాలని సిద్ధాంతం సంకల్పంతో ఉపాధ్యాయులకు ప్రతినెల లక్షలాది జీతాలను అందజేస్తుంది. కానీ ఆ గ్రామంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో పేద విద్యార్థులు ప్రతిరోజు చదువుకోవడానికి వస్తున్నారు ఉదయం పాఠశాల ముందు విద్యార్థులకు ఉపాధ్యాయులు ప్రార్ధన నిర్వహించాల్సి ఉన్నది కానీ విద్యార్థులకు బదులు ఆ గ్రామానికి చెందిన ఓ ప్రజా ప్రతినిధి తన బర్రెలను పాఠశాల ముందు కట్టి వేయడంతో పాఠశాలకు వచ్చే ఉపాధ్యాయులు అనేకసార్లు పై అధికారులకు నివేదించిన ఆ గ్రామానికి చెందిన ఓ ప్రజా ప్రతినిధి బెదిరింపులకు భయపడుతున్నారని ఆరోపణలు దండుగా వెల్లువెత్తుతున్నాయి. పాఠశాల ముందు ఆ గ్రామానికి చెందిన ప్రజాప్రతినిధి తన అండ బలం కండబలంతో ఎవరు ఏం చేస్తారనే బలముతో ఎవరు ఆ పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు ముందుకు సాహసం చేయలేకపోతున్నారు. ఈ విషయాన్ని ఆ గ్రామానికి చెందిన ప్రజలు పాఠశాల ఉపాధ్యాయులు సంబంధిత మండల విద్యాధికారికి అనేకమార్లు ఫిర్యాదు చేసిన మండల విద్యాధికారి ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపణలు దండుగా గ్రామంలో వెలువెత్తుతున్నాయి. అనేకమార్లు మీడియా లో వచ్చిన జిల్లా అధికారులు ఎవరు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం చాలా దారుణమని గ్రామంలో ప్రజలు చర్చించుకుంటున్నారు. ఆ గ్రామానికి చెందిన ఓ గ్రామ లీడర్ తన అండబలా అని ఉపయోగించుకొని ఎవరు ఎలాంటి చర్యలు తీసుకోకుండా తన బర్రెలను గొర్రెలను ప్రభుత్వ పాఠశాల ముందు అక్కడే ఉంచడం జరుగుతుందని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇకనైనా జోగులాంబ గద్వాల జిల్లా ఎస్పీ కలెక్టర్ ఒకసారి ఆ గ్రామాన్ని సందర్శించి పాఠశాలలో అక్రమంగా బర్రెలు గొర్రెలను కట్టబెట్టడంతో అట్టి గ్రామ లీడర్ పై చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై గ్రామస్తులు అనేకసార్లు మండల విద్యాధికారి కి అనేకసార్లు ఫిర్యాదు చేసిన తూతూ మంత్రంగా ఇలాంటి చర్యలు తీసుకోకపోవడం చాలా బాధాకరమని ఆ గ్రామ ప్రజలు అట్టి అధికారిపై మండిపడుతున్నారు.

**అనేకసార్లు పై అధికారులకు ఫిర్యాదు చేశాం..**

వేలంపాడు గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణలో గొర్రెలు, బర్రెలు స్కూల్ ఆవరణలో కడుతు న్న అట్టి యజమానిపై పై అధికారులకు జిల్లా కలెక్టర్కు నివేదించారు ఎవరు ఎలాంటి చర్యలు తీసుకోలేదు రేపు గ్రామానికి వెళ్లి మరోసారి తనిఖీ చేస్తాం.

**– ఎంఈఓ అశోక్ కుమార్**

# మమ్మల్ని ఆదుకోండి సారూ.. : రాజాపూర్‌లో ఆటో డ్రైవర్ల ధర్నా



**రాజాపూర్, మేజర్‌న్యూస్:** కాంగ్రెస్ సర్కారు ఉచితబస్సు ప్రయాణపథకంతో తమ ఉపాధి దెబ్బతిన్నదంటూ ఆటోడ్రైవర్లు మండిపడ్డారు. తమ కుటుంబాలన్నీ రోడ్డున పడ్డాయంటూ ఆవేదన వ్యక్తంచేశారు. బుధవారం మహబూబ్ నగర్ జిల్లా రాజాపూర్ మండలంలోని ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఆటోలు నిలుపుదల చేసి రాజాపూర్ ముఖ్య కూడలిలో వారు ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ సభ్యులు మాట్లాడుతూ తాము డిగ్రీలు చదువుకున్నా ఉద్యోగాలు దొరక్క ఆటోలు నడుపుకుంటూ జీవనం గడిస్తున్నామన్నారు. రోజుకు 500 సంపాదించే మాకు కాంగ్రెస్ సర్కారు ప్రవేశపెట్టిన మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం వల్ల కనీసం 200 కూడా సంపాదన రావడం లేదన్నారు. ఫైనాన్స్‌లో అప్పు తీసుకుని ఆటోలు కొనుక్కున్నామని, కుటుంబ పోషణ భారమై పోతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం మాకు ప్రత్యామ్నాయ ఉపాధి చూపాలని, ప్రతినెల జీవన భృతి , ప్రతి ఆటో డ్రైవర్‌కు జీవిత బీమా పాలసీ సౌకర్యం కల్పించాలని వారు డిమాండ్ చేశారు. తక్షణమే చర్యలు తీసుకోకుంటే మాకు ఆత్మహత్యలే శరణ్యమని, సర్కారు స్పందించకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని ఈ సందర్భంగా వారు హెచ్చరించారు. ఈ ధర్నా కార్యక్రమంలో రాజాపూర్ మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.



## కలెక్టరేట్ ఏ.ఓ గా డి. చంద్రశేఖర్



**నాగర్‌కర్నూల్, మేజర్ న్యూస్:** నాగర్ కర్నూలు జిల్లా కలెక్టరేట్ అడ్మినిస్ట్రేటివ్ అధికారిగా డి. చంద్రశేఖర్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. నాగర్‌కర్నూల్ కలెక్టరేట్ ఏవోగా పని చేసిన శ్రీనివాసులును అచ్చంపేట ఆర్డిఓ ఆఫీస్ ఏవోగా బదిలీ చేస్తూ మంగళ వారం రాత్రి ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా కలెక్టర్ పి.ఉదయ్ కుమార్. ప్రస్తుతం నాగర్ కర్నూల్ కలెక్టరేట్లో ఈ సెక్షన్ సూపరిండెంట్ గా పనిచేస్తున్న డి.చంద్రశేఖర్‌కు కలెక్టరేట్ ఏవోగా అదనపు బాధ్యతలను అప్పగించారు. అదేవిధంగా పదరా తాహసిల్దారుగా పనిచేస్తున్న తబితారాణిని ఉప్పునుంతల తాహసిల్దారుగా, అచ్చంపేట తహసీల్దారుగా పనిచేస్తున్న శైలేంద్ర కుమార్ ను పదరా తాహసిల్దారుగా, పెంట్లవెల్లి తహసిల్దారుగా పనిచేస్తున్న జమీల్ ను కొల్లాపూర్ ఆర్డీవో కార్యాలయ ఏవోగా, కొల్లాపూర్ ఆర్డీవో కార్యాలయంలో ఏవో గా పని చేస్తున్న నయాబ్ తహసిల్దార్ హిమబిందును పెంట్లవెల్లి తాహసిల్దారుగా అదనపు బాధ్యతలు అప్పగిస్తూ నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్ ఉత్తర్వులను జారీ చేశారు.

## రాష్ట్రస్థాయి కబడ్డీపోటీలకు రాజాపూర్ పాఠశాల విద్యార్థి మౌనిక ఎంపిక

### - మౌనికను అభినందించిన పాఠశాల ఉపాధ్యాయులు



**రాజాపూర్, మేజర్ న్యూస్ :** 67 రాష్ట్రస్థాయి కబడ్డీపోటీలకు రాజాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి మౌనిక ఎంపిక అయినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆనంద్ కుమార్, ఫిజికల్ డైరెక్టర్ వాడెన్న తెలిపారు. ఈనెల 23 నుంచి 25 వరకు హనుమకొండ జిల్లాలో జరిగే 67వ రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ 17 సంవత్సరాల లోపు బాలికల విభాగంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా జట్టుకు జె.మౌనిక ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆనంద్ కుమార్, ఫిజికల్ డైరెక్టర్ వాడెన్న తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారురాలుని పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ అభినందించారు. క్రీడల్లో మంచి ప్రతిభను కనబరిచి తిరిగి రావాలని పాఠశాల ఉపాధ్యాయ బృందంతో పాటు పాఠశాల విద్యార్థులు ఆకాంక్షించారు.

## బేస్ క్యాంప్ వాచర్లకు రూ.10 లక్షల జీవిత బీమా అందజేత




**లింగాల మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని నల్లమల అటవీ ప్రాంతంలో పనిచేస్తున్న బేస్ క్యాంపు వాచర్లకు 10లక్షల జీవితబీమా పత్రాలను బుధవారం అందచేశారు. ఈ సందర్భంగా అచ్చంపేట ఎఫ్డిఓ తిరుమలరావు మాట్లాడుతూ అటవి తల్లి ఒడిలో బేస్ క్యాంపు వాచర్లుగా అంకిత భావంతో సేవలను అందిస్తున్నందుకు అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ అటవి ప్రాంతంలో పనిచేస్తున్న బేస్క్యాంపు వాచర్లకి ఫీల్డ్ డైరెక్టర్ అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ సర్కిల్ శ్రీమతి క్షితిజ చేతుల మీదుగా, నాగర్కర్నూల్ జిల్లా డిఎఫ్ఎ రోహిత్ గోపిడి, డిఎఫ్ఎ అమ్రాబాద్, ఎఫ్ఓ విశాల్ సమక్షంలో టైగర్ ప్రొటెక్షన్ బెస్ క్యాంప్ వాచర్లకు రాష్ట్రంలో మొట్టమొదటి సారి 10లక్షల జీవిత భీమా పాలసి సర్టిఫికెట్ లను పంపిణీ కార్యక్రమాన్ని ఇటీవలనే మన్ననూర్ ప్రారంభించడం జరిగిందని తెలిపారు. బేస్క్యాంప్ వాచర్లకు ఆయా రేంజ్ అధికారుల అధ్వర్యంలో పాలసి సర్టిఫికెట్లు ఇవ్వడం జరిగుతుందని తెలిపారు. విధి నిర్వహణలో మరణించిన వారికి 10 లక్షల బీమా అంగవైకల్యం కలిగిన వారికి ఐదు లక్షలు బీమా సౌకర్యం కల్పించినట్లు వెల్లడించారు. లింగాల పరిధిలోని 15 మంది బేస్ క్యాంప్ వాచార్లకు భీమా పత్రాలను అందజేశారు ఈ పంపిణీ కార్యక్రమంలో లింగాల ఎఫ్ఆర్ఓ వీరేశం, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు శివాజీ, నాగార్జున, ఖాదర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## దేవాలయ నూతన ముఖద్వారం ప్రారంభించిన ఎమ్మెల్యే



**గద్వాల మేజర్ న్యూస్:** గద్వాల నియోజకవర్గం మల్దకల్ మండలం కేంద్రంలో శ్రీశ్రీశ్రీ స్వయంభు లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవాలయ నూతన ముఖద్వారాన్ని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ప్రారంభించారు. అంతకు ముందు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీస్సులను పొందారు. వేద పండితులు ఎమ్మెల్యేకు పూర్ణకుంమంతో స్వాగతం పలికారు. అదేవిధంగా దేవాలయంలో ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటుచేసిన అన్నదాన షెడ్డు ను మాజీ ఎంపీపీ, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత సత్య రెడ్డి, వారి తల్లిదండ్రులు వెంకటమ్మ చిన్న వెంకట



రెడ్డి జ్ఞాపకార్థంగా ఏర్పాటుచేసిన అన్నదానం షెడ్డు ను ఎమ్మెల్యే రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు. త్వరలో జరగబోయే జాతరను కూడా అన్ని విధాలుగా అంగరంగ వైభవంగా నిర్వహించాలని భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని సౌకర్యాలను కల్పించాలని ఆలయం చైర్మన్, ఈవో సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రాజారెడ్డి, జెడ్పిటిసి ప్రభాకర్ రెడ్డి, ఆలయ చైర్మన్ ప్రహల్లాద రావు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు విక్రమ్ సింహారెడ్డి, మల్లికార్జున్ రెడ్డి, మధు, నరేందర్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నాగలదీన్నే బ్రిడ్జి ప్రారంభత్సవంలో పాల్గొన్నా అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు



**ఐజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజక వర్గం బార్డర్ పరిధి లో గల నాగల దీన్నే బ్రిడ్జి నీ బుధవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రి బుగ్గన రాజేంద్ర ప్రసాద్ అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు తో కలిసి ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే విజయుడు మాట్లాడుతూ .. ఆంధ్ర తెలంగాణా ప్రాంతాల కు రవాణా సౌకర్యాలు అందుబాటులో ఉండే విధంగా ఇట్టి బ్రిడ్జి నిర్మాణం చేపట్టడం జరిగింది..ఇట్టి బ్రిడ్జి బుధవారం ప్రారంభించు కావడం చాలా సంతోషంగా ఉంది. తెలంగాణా ప్రాంత ప్రజలు ఎక్కువగా ఎమ్మిగనూరు ప్రాంతంలో వ్యాపార





లావాదేవీలు కొనసాగిస్తున్నారు. అలాగే ప్రసిద్ది గాంచిన దేవాలయాలు దర్శనం కోసం భక్తులు చాలా దూరం ప్రయాణం చేయాల్సి వచ్చేది..అలాంటిది ఈ బ్రిడ్జి నిర్మాణం పూర్తయిన సందర్భంగా రవాణా సౌకర్యాలు చాలా చాలా అనువుగా ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మిగనూరు ఎమ్మేల్యే చెన్న కేశవ రెడ్డి...కర్నూల్ కలెక్టర్ సృజన తదితరులు పాల్గొన్నారు.

## చెన్నంపల్లి కు చేరుకున్న వికసత్ భారత్ సంకల్పయాత్ర



**లింగాల, మేజర్ న్యూస్:** ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం చేపట్టిన వికసత్ భారత్ సంకల్పయాత్ర బుధవారం చెన్నంపల్లి కు చేరుకుంది. ప్రత్యేక వాహనంలో ఎస్ఈడి స్క్రీన్ పైన ప్రదర్శించిన ప్రధాని నరేంద్ర మోడీ ప్రసంగాన్ని చూడడానికి ప్రజలు ఆసక్తి కనపరిచారు. ఈ కార్యక్రమాన్ని బల్మూర్ బ్యాంక్ మేనేజర్ పవన్ కుమార్ ప్రారంభించారు. ప్రధాని నరేంద్ర మోడీ పంపిన సందేశాన్ని చదివి వినిపించారు. భారతదేశాన్ని 2047 సంవత్సరానికి అభివృద్ధి చెందిన స్వాలంభవన చెందిన దేశంగా తయారు చేస్తాము. వలసవాద జాడాలను లేకుండా చేస్తాము. మన వారసత్వాన్ని పండుగలా జరుపుకుంటాము. ఏకత్వాన్ని బలపరుస్తాము అదేవిధంగా భారతదేశాన్ని కాపాడే వారిని గౌరవిస్తాము. భారత పౌరులుగా మా విధులను బాధ్యతో నిర్వర్తిస్తామని ప్రజల చేత ప్రతిజ్ఞ చేయించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల పట్ల గ్రామీణులకు అవగాహన కల్పించడానికి ఈ యాత్రను కేంద్ర ప్రభుత్వం చేపట్టిందని తెలిపారు. సంక్షేమ అభివృద్ధి పథకాలను సద్వినియోగపరుచుకొని స్వయం సమృద్ధి సాధించినప్పుడే భారతదేశం ప్రగతి సాధిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ అధ్యక్షులు యాదగిరి సలేశ్వరం తదితరులు పాల్గొన్నారు.

## జోగులాంబ అమ్మవారి దర్శనానికి బయలుదేరిన కాంగ్రెస్ నాయకులు



**పాలమూరు మేజర్ న్యూస్ :** మహబూబ్నగర్ ఎమ్మెల్యేగా ఎన్ఎం శ్రీనివాస్ రెడ్డి గెలిచిన సందర్భంగా మహబూబ్నగర్ రూరల్ మండలం లోని జమిస్తాపూర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు జోగులాంబ ఆలయ దర్శనానికి బుధవారం బయలుదేరారు. నాలుగు బస్సుల్లో 500 మంది గ్రామ ప్రజలతో 4 సర్వీస్ బస్సుల్లో అమ్మవారి దర్శనానికి బయలుదేరిన వాహనాలను కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు సాయిబాబ మహబూబ్నగర్ రూరల్ మండల్ ఎస్సీ సెల్ అధ్యక్షులు బాలయ్య ఆధ్వర్యంలో కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. కాంగ్రెస్ పార్టీ మహబూబ్నగర్ మండల ప్రెసిడెంట్ మల్లు నరసింహారెడ్డి గ్రామ వార్డు మెంబర్స్ రఘు, నాగయ్య, తిరుపతయ్య, నరసింహులు,గోవింద్, రేణిగుంట మురళీధర్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## మహిళలకు ఉచిత ప్రయాణాన్ని సవరించాలని తహసిల్దార్‌కు వినతి




**గోపాలపేట మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకం కింద చేపడుతున్న మహిళలకు ఉచిత ప్రయాణ పథకాన్ని సవరించాలని ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో తాసిల్దార్ శ్రీనివాసులకు వినతిపత్రాన్ని అందజేశారు ఆర్టీసీ బస్సులో మహిళా ఉచిత ప్రయాణాన్ని తెల్ల రేషన్ కార్డు ఉన్న పేద మహిళలకు మాత్రమే అవకాశం కల్పించాలని ప్రభుత్వ మహిళా ఉద్యోగులకు ఉచిత ప్రయాణాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు ఉచిత ప్రయాణం ప్రభావం వల్ల ఆటో కార్మికులకు తీవ్ర నష్టం సంభవిస్తుందని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి జిల్లా కార్యదర్శి వెంకటయ్య మహారాజ్ మండల ఇన్చార్జి తరుణ్ రమేష్ కిరణ్ కళ్యాణ్ కోటీశ్వర్ పాల్గొన్నారు.

## బడి ఈడు పిల్లలందరూ బడిలో ఉండాలి

### - ప్రధానోపాధ్యాయులు కుమార్



**తెలకపల్లి మేజర్ న్యూస :** బడి ఈడు వయసుగల పిల్లలందరూ బడిలోనే ఉండాలని బొప్పల్లి ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుమార్ అన్నారు. తెలంగాణ సమగ్ర శిక్ష మరియు విద్యాశాఖ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన బడి బయటి విద్యార్థుల గుర్తింపు మరియు ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల యొక్క గుర్తింపు సర్వేలో భాగంగా మండల పరిధిలోని బొప్పల్లి మరియు జంగమోనిపల్లి గ్రామాలలో సర్వే నిర్వహించారు ఈ సందర్భంగా బొపల్లి గ్రామంలో ఇటీవల మధ్యలో బడి మానేసిన యాదగిరి అనే విద్యార్థిని గుర్తించి వారి ఇంటి వద్దకు వెళ్లి తల్లిదండ్రులతో మాట్లాడి విద్యార్థిని బడిలో చేర్పించారు ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు కుమార్, రామేశ్వర్ రావు మరియు క్లస్టర్ రిసోర్స్ పర్సన్ శ్యాంసుందర్ మరియు ఇన్ క్లూజివ్ ఎడ్యుకేషన్ రీసోర్స్ పర్సన్ రాజవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు.

# మద్యం దుకాణాన్ని తొలగించాలి

## - తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విద్యార్థినీలు - డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వర్ధం సైదులు



**ఉప్పునుంతల మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని జిల్లా ఉన్నంత పాఠశాల సమీపంలో కొత్తగా ఏర్పాటుచేసిన మద్యం దుకాణాన్ని తక్షణమే తొలగించాలని భారత ప్రజాతంత్ర యువజన సమైక్య డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వర్ధ0 సైదులు బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమీపంలో ఎం.ఎన్.జి వైన్స్ షాప్ ని తక్షణమే తొలగించాలని లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని వారు డిమాండ్ చేశారు పాఠశాల సమీపంలో ఏర్పాటు చేయడం ద్వారా విద్యార్థులకు చదువుకి ఆటంకం కలిగే ప్రమాదం ఉందని వారు అన్నారు. విద్యార్థులు ప్రతిరోజు మద్యం దుకాణం ముందుగా వెళు తుంటే దృష్టి పడే ప్రమాదం ఉందన్నారు. ఉదయం సాయంత్రం ప్రతిరోజు మద్యం దుకాణం ముందు నుంచే విద్యార్థులు వెళ్ళవలసి ఉంటుంది కాబట్టి విద్యార్థుల చదువులో పై ప్రభావం పడుతుంది కాబట్టి తక్షణమే మద్యం షాప్ యజమాన్యం వైన్ షాప్ ని తొలగించాలని డిమాండ్ చేశారు. దారి గుండా వెళుతుంటే అమ్మాయిలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని వారు గుర్తు చేశారు విద్యార్థిని తల్లిదండ్రులు పాఠశాలకి పంపించాలంటే ఇబ్బంది పడుతున్నారు అని వారు గుర్తు చేశారు తక్షణమే విద్యాధికారి మరియు ఎక్సైజ్ అధికారులు స్పందించి మందు దుకాణాన్ని తొలగించాలని లేకుంటే డివైఎఫ్ఐ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు.

## పార్లమెంట్ ముట్టడి కార్యక్రమంలో పాల్గొన్న యువజన కాంగ్రెస్ నాయకులు



**గండీడ్ మేజర్ న్యూస్:** విపక్ష ఎంపీల సస్పెన్షన్ ని ఎత్తివేయాలని వికారాబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ హరిందర్ రావు బిజెపి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం జాతీయ యువజన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పార్లమెంట్ ముట్టడి కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివసేనారెడ్డి ఆధ్వర్యంలో పాల్గొని పార్లమెంట్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా వికారాబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ హరిందర రావు మాట్లాడుతూ పార్లమెంట్ లో జరిగిన భద్రత వైఫల్యం పై కేంద్ర హోం మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని ఉభయసభల్లో విపక్ష ఎంపీలు ఆందోళన చేపట్టడంతో బిజెపి ప్రభుత్వం విపక్ష ఎంపీలను సస్పెండ్ చేసి కక్ష సాధింపు చర్యలకు పాల్పడడం సరైన నిర్ణయం కాదు అని అన్నారు. వెంటనే ఎంపీలపై విధించిన సస్పెన్షన్ను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సతీష్ రెడ్డి,వికారాబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ హరిందర్ రావు,జగన్,రామకృష్ణారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి,విద్యాధర్ రెడ్డి, రాంగోపాల్ రెడ్డి,శివ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# టీచర్ సపోర్ట్ గ్రూప్ పై ప్రత్యేక శ్రద్ధ అవసరం

## - జాలి ఫోనిక్ సరిగ్గా అమలుచేస్తున్న పాఠశాలకు అభినందన



**ఊట్కూర్ మేజర్ న్యూస్ :** ఊట్కూర్ మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో జాలీ పోనిక్స్ టీమ్, డిఆర్పి ల ద్వారా జాలి ఫోనిక్స్, ఎఫ్. ఎల్. ఎన్ 2.0 అమలు తీరు ను పరిశీలించారు. అనంతరం మధ్యాహ్నం 3 గం. ల నుండి ఊట్కూర్ కేంద్రంలో రైతు వేదిక లో, జిల్లా విద్యాధికారి అబ్దుల్ ఘని ఆధ్వర్యంలో మండలంలోని ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయుల తో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశాన్ని ఉద్దేశిస్తూ జిల్లా విద్యాధికారి అబ్దుల్ ఘని మాట్లాడుతూ ఉపాధ్యాయుల కరదీపికల ఆధారంగా బోధనా చేసి వర్క్ బుక్స్ రోజూ కరెక్షన్స్ చేసి, సహాయం అవసరమున్న టీచేర్ సపోర్టు గ్రూప్ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. ఫోనిక్స్ అమలులో చాలా పాఠశాలలు మెరుగ్గా అమలు పరుస్తున్న యూపీఎస్ ఎడివెల్లి, యూ,పి,యస్,నిడుగుర్తి ప్రాథమిక పాఠశాల ఓబులపూర్,యూ,పి,యస్,మల్లె పల్లి,ఊట్కూర్ ఉర్దూ మీడియం, సీపీఎస్ ఊట్కూర్ , సీపీఎస్ పులిమామిడి పాఠశాల ఉపాధ్యాయుల ను అభినందించారు.ఫోనిక్స్ ద్వారా విద్యార్థులు ఆంగ్లంలో అనర్గళంగా మాట్లాడతారని, అందుకు ఉపాధ్యాయులు తప్పనిసరిగా ప్లాన్ అనుగుణంగానే నేర్పాలన్నారు. ప్రతీ పాఠశాలలో విద్యార్థుల భాష సామర్థ్యాలు మెరుగయ్యేందుకి మాత్రమే లైబ్రరీ పీరియడ్ ఉపయోగపడుతుందని, అందుకు అందరూ ఉపాధ్యాయులు చొరవ తీసుకుని ప్రతీ విద్యార్థి ధారాళంగా చదివేలా శిక్షణ ఇవ్వాలని, లైబ్రరీ పకడ్బందీగా అమలుపరచాలన్నారు. ఉపాధ్యాయులు 5ం1 విధానంలో బోధన మరియు మూల్యాం కనం, ఉపాధ్యాయులు ఎప్పటికి అప్పుడు వర్క్ బుక్స్ ను మూల్యాంకనం చేయాలని ,యఫ్, యల్,యను,ఏ,పి, పి,లో నెల వారిగా నమోదు చేయాలన్నారు. ఈ సమీక్ష లో,ఏ, యం, ఓ,విద్యాసాగర్, జి,%+ఎవీ% రమేష్ %ూూ% శ్రీనివాస్,మండల నోడల్ ఆఫీసర్ సురేష్,%వీజూ% వెంకట య్య, %జఎవీ% సత్యనారాయణ, వెంకట్ రెడ్డి డి.ఆర్.పి శ్రీకాంత్, రాఘవేంద్ర, నరేందర్ శ్రీనివాస్,లక్ష్మన్ ,అపర్ణ,జానకి రాములు, రాజునాయక్, భాస్కర్ రెడ్డి, రసీద్ మండల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ఘనంగా కామ్రేడ్ దేశం వెంకట్ రెడ్డి వర్ధంతి వేడుకలు



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి మండలం మార్చాల గ్రామంలో కామ్రేడ్ దేశం వెంకట్ రెడ్డి వర్ధంతి సందర్భంగా సీపీఎం పార్టీ నాయకులు ఆయన స్తూపం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పించారు. కామ్రేడ్ దేశం వెంకట్ రెడ్డి చేసిన సేవలను కొనియాడారు, ఆయన చనిపోయే వరకు నిరుపేదల తరపున పోరాటాలు చేశారని గుర్తు చేశారు, ప్రజా పోరాటాలలో ముందుండే వారని,తన ఉపాధ్యాయ వృత్తికి  రాజీనామా చేసి సీపీఎం పార్టీ లో చేరారని అన్నారు, కార్యక్రమంలో  సిపిఎం జిల్లా కార్యదర్శి పర్వతాలు, వెంకట్ రెడ్డి సతీమణి విజయక్క, సీపీఎం నాయకులు బి. ఆంజనేయులు, ఏపీ మల్లయ్య, ఆంజనేయులు, బాల్ రెడ్డి, కన్నుల వెంకటయ్య, రైతు సంఘం రాష్ట్ర నాయకులు టి.కిశోర్, పెంటయ్య, సుల్తాన్, కృష్ణయ్య, కేశవులు, జిల్లా జర్నలిస్ట్ సంఘం నాయకులు యూసుఫ్ బాబా, మార్చాల గ్రామ వార్డు సభ్యులు గౌసుద్దిన్, పాండు, యువజన సంఘం సభ్యులు గణేష్, శ్రీశైలం, శ్రీనివాసులు, పాండు, బీరయ్యా, విశ్వేశ్వర్,సికిందర్,రాజు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## అప్పాయిపల్లికు చేరుకున్న వికసత్ భారత్ సంకల్పయాత్ర

**లింగాల, మేజర్ న్యూస్:** ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం చేపట్టిన వికసత్ భారత్ సంకల్పయాత్ర బుధవారం  అప్పాయి పల్లికు చేరుకుంది. ప్రత్యేక వాహనంలో ఎస్ఈడి స్క్రీన్ పైన ప్రదర్శించిన ప్రధాని నరేంద్ర మోడీ ప్రసంగాన్ని చూడడానికి ప్రజలు ఆసక్తి కనపరిచారు. ఈ కార్యక్రమాన్ని బల్మూర్ బ్యాంక్ మేనేజర్ పవన్ కుమార్  ప్రారంభించారు. ప్రధాని నరేంద్ర మోడీ పంపిన సందేశాన్ని చదివి వినిపించారు. భారతదేశాన్ని 2047 సంవత్సరానికి అభివృద్ధి చెందిన స్వాలంభవన చెందిన దేశంగా తయారు చేస్తాము. వలసవాద జాడాలను లేకుండా చేస్తాము. మన వారసత్వాన్ని పండుగలా జరుపుకుంటాము. ఏకత్వాన్ని బలపరుస్తాము అదేవిధంగా భారతదేశాన్ని కాపాడే వారిని గౌరవిస్తాము. భారత పౌరులుగా మా విధులను బాధ్యతో నిర్వర్తిస్తామని ప్రజల చేత ప్రతిజ్ఞ చేయించారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల పట్ల గ్రామీణులకు అవగాహన కల్పించడానికి ఈ యాత్రను కేంద్ర ప్రభుత్వం చేపట్టిందని తెలిపారు. సంక్షేమ అభివృద్ధి పథకాలను సద్వినియోగపరుచుకొని స్వయం సమృద్ధి సాధించినప్పుడే భారతదేశం ప్రగతి సాధిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ అధ్యక్షులు యాదగిరి సలేశ్వరం తదితరులు పాల్గొన్నారు.

## కులవివక్షత పై నిందితులకు శిక్షపడేల దర్యాప్తును పూర్తిచేయాలి

### - పోలీస్ శాఖకు తెలంగాణ లోకాయుక్త ఆదేశాలు

**రేవల్లి మేజర్ న్యూస్ :** కులవివక్షతకు గురై బాధితుడు పిర్యాదు చేసి ఏడాది గడుస్తున్న కేవలం ఎఫ్ ఐ ఆర్ మాత్రమే నమోదు చేసి చేతులు దులుపుకోవడం ఏంటని, ప్రశ్నిస్తూ వెంటనే నిందితులకు శిక్షపడేల దర్యాప్తును పూర్తిచేయాలని తెలంగాణ లోకాయుక్త వనపర్తి డిఎస్పి ఆనంత రెడ్డిని ఆదేశించింది, ఇందుకు సంభందించిన వివరాల ప్రకారం రేవల్లి మండల కేంద్రానికి చెందిన ఎం ఏ సలాం మజాహిద్ ను అదేగ్రామానికి చెందిన ప్రస్తుత మండలపరిషత్ కో అప్షన్ ఎం డి ఖాజ, అతని అనుచరులైన ఎం డి. శాలీ, ఎం డి. సలీం లు కులావివక్ష చూపి అవమానించారని, పండుగలకు మసీదులో ప్రార్తనలు మరియు శు భాకార్యాలలో పాల్గున్న తన కుటుంభ సభ్యులను అవమానించారని, వివిధ సంఘటనలు తెలుపుతూ 2022 నవంబర్ నేలలో స్థానిక పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసినా అప్పటి ఎస్ ఐ మల్లేష్ పట్టించుకోక పోవడంతో జిల్లా ఎస్ పి, కలెక్టర్ లకు పిర్యాదుచేయగా అట్టి విచారణలో ఉమ్మడి మండల మాజీ ఎంపీపీ జానకిరాం రెడ్డి తన అనుచరలతో తలదూర్చి కేసు ముందుకు సాగకుండా చేయడంతో, పిర్యాదు దారుడు సలాం మజాహిద్ న్యాయవాది సహాయం తో వనపర్తి కోర్టులో ప్రవేటు కేసు వేసి న్యాయం చేయాలకి కోరుతూ న్యాయస్థానాన్ని , మరియు రాష్ట్ర లోకాయుక్తకు పిర్యాదు చేయడం తో రెండు నెలల క్రితం కంటితుడుపు చర్యగా ఎఫ్ ఐ ఆర్ నమోదు చెసి నెలలు గడుస్తున్నా చార్జ్ షీట్ నమోదు చేయక పోవడంతో బుధవారం కోర్టు వాయిదాలో పాల్గొన్న బాధితుడు సలాం విషయాన్నీ న్యాయస్తానం దృష్టికి తీసుకెళ్లాగా త్వరగా చార్జ్ షీట్ నమోదు చెసి నిందితులకు శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని వనపర్తి డిఎస్పి అనంతరెడ్డిని న్యాయమూర్తి ఆదేశించారు. ఈ ఆదేశం పట్ల బాధితుడు సలాం మజాహిద్ తనకు న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశాడు.

# లంబాడీల సంస్కృతిని ప్రతిబింబించేలా తుల్జా భవాని పండుగలు

### - అమ్మవారిని కొలిస్తే కోరిన కోర్కెలు తీరుతాయని - లంబాడీల ప్రగాఢ విశ్వాసం

### - ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి



**రాజాపూర్, మేజర్ న్యూస్ :** భారతదేశం భిన్న సంస్కృతులు, ఆచారాలు, సంప్రదాయాలకు నిలయాలని, ఎన్నో మతాలు, కులాలు, జాతులు ఉన్న మన దేశంలో ఒక్కో మతానికి, ఒక్కో కులానికి, జాతులకు ప్రత్యేకించి పండుగలు ఉన్నాయని జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి అన్నారు. మంగళవారం రాత్రి రాజాపూర్ మండలం సింగమ్మగూడ గ్రామపంచాయతీలోని రాయికుంట తండాలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నారాయణ నాయక్ నిర్వహించిన తుల్జా భవాని పూజ వేడుకల్లో ఆయన పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి మాట్లాడుతూ కొన్ని పండుగలు యావత్



దేశం అంతటా జరుపుకుని భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటుతున్నాయని, మరికొన్ని పండుగలను వారి వారి ప్రాంతాలు, జాతులను బట్టి పండుగల పేర్లు మారుతుంటాయన్నారు. లంబాడీలు జరుపుకునే తుల్జా భవాని  పండుగలు వారి సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబిస్తాయని, లంబాడీల ఆరాధ్య దైవమైన తుల్జాభవానీ మాతను కొలుస్తూ ఎంతో ఘనంగా జరుపుకుంటారన్నారు. ఈ పండుగలను జరుపుకోవడం కొన్నేళ్ల నుంచి ఆనవాయితీగా వస్తుందని, ప్రతి ఏటా కార్తీక పౌర్ణమి తరువాత వచ్చే మొదటి మంగళవారం నుంచి 45 రోజులపాటు నవంబర్, డిసెంబర్ నెలల్లో వారు ఈ పండుగలను జరుపుకుంటారన్నారు. పట్టణ నాగరికతకు దూరంగా ఉంటూ ఏడాది పొడవునా కాయకష్టం చేసుకుని బతికే లంబాడీలకు దసరావ్ పండుగ వచ్చిందంటే ప్రతి ఇంటా సంబురాలు జరుపుకుంటారని ఆయన పేర్కొన్నారు. గిరిజనులు చిన్నా పెద్దా, ఆడా, మగా అనే తేడాలేకుండా ఆనందోత్సాహాలతో ఈ పండుగ సంబురాల్లో మునిగి తేలుతుంటారన్నారు. రాయికుంట తండాకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు నారాయణ నాయక్ నిర్వహించిన ఈ తుల్జా భవాని పూజా వేడుకల్లో జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి మాతృమూర్తి శశికళ రెడ్డి, గుండ్ల పొట్లపల్లి గ్రామ సర్పంచ్ రాఘవేందర్ రెడ్డి, ఎంపీటీసీ సునీత శ్రీనివాస్ నాయక్,  జడ్పిటిసి మోహన్ నాయక్ తనయుడు సంతోష్ నాయక్,  రఘునాయక్, మహేష్ జర్నలిస్ట్ తదితరులు పాల్గొని తుల్జా భవాని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# సేల్స్ ప్రమోషన్ యాక్ట్ 19 76 ను పునరుద్ధరించాలి : సిఐటియు






**పాలమూరు మేజర్ న్యూస్ :** సేల్స్ ప్రమోషన్ యాక్ట్ 1976 ను పునరుద్ధరించాలని సిఐటియు రాష్ట్ర నాయకులు కిల్లే గోపాల్ డిమాండ్ చేశారు. తెలంగాణ మెడికల్ సేల్స్ అండ్ రిప్రజెంటేటివ్స్ (టీ ఎం ఎస్ ఆర్ యు) ఆధ్వర్యంలో దేశవ్యాప్త సమ్మెలో భాగంగా బుధవారం రోజు మున్సిపల్ టౌన్ హాల్ నుండి  పట్టణ పురవీధుల గుండా టీటీడీ కళ్యాణ మండపం వరకు భారీ బైక్ ర్యాలీ చేపట్టారు. అనంతరం అక్కడే జరిగిన  సమ్మె శిబిరం లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.  మెడికల్ రిప్స్ సమస్యల పరిష్కారంలో కేంద్ర బిజెపి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందన్నారు. 1976 సేల్స్ ప్రమోషన్ యాక్ట్ ను రద్దు చేయడం వల్ల మెడికల్ రిప్స్ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే పునరుద్ధరించాలన్నారు.మందుల ధరలు తగ్గించాలని, మందులపై జిఎస్టి ఎత్తివేయాలని, మెడికల్ రిప్పులకు ఉద్యోగ భద్రత ,పిఎఫ్, ఈఎస్ఐ ,బోనసు, గ్రాటివిటీ ,పెన్షన్ సౌకర్యాలు కల్పించాలని, వేధింపులు పని ఒత్తిడి తగ్గించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ కురుమూర్తి,సమ్మె శిబిరానికి మద్దతుగా ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు రాములు యాదవ్ ,బ్యాంకు ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు తిరుమలరెడ్డి, గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మైనుద్దీన్, శ్రావణ్ కుమార్, మెడికల్ ఏజెన్సీల అసోసియేషన్ జిల్లా కార్యదర్శి ప్రశాంత్, మెడికల్ హెూల్ సేల్ షాప్ ల రిటైల్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి పుల్ల, ఐ ఎం ఏ జిల్లా అధ్యక్షులు డాక్టర్ రామ్మోహన్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వరదగాలన్న ,మెడికల్ అసోసియేషన్ వర్కింగ్ కమిటీ సభ్యులు మల్లికార్జున్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఇమ్రాన్, శోభన్ యాదవ్, సిఐటియు జిల్లా కోశాధికారి చంద్రకాంత్, పట్టణ సిఐటియు కన్వీనర్ రాజకుమార్, మారుతి, రమేష్, అమరేందర్, నవీన్, భాను,శివ,ఉద్దేశించి ప్రసంగించారు. సమావేశంలో మెడికల్ రిప్రజెంటేటివ్లు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోను రాణించాలి

### - దాసర్ దొడ్డి గ్రామపంచాయతీ సెక్రటరీ శారద



**మక్తల్, రూరల్ మేజర్ న్యూస్:** మక్తల్ మండల పరిధిలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల దాసర్ దొడ్డి విద్యార్థిని విద్యార్థులకు ప్రభుత్వం సరఫరా చేస్తున్న స్పోర్ట్స్ కిట్టును గ్రామ పంచాయతీ సెక్రెటరీ శారద పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయ బృందానికి అందజేసింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువతను క్రీడల్లో ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని విద్యార్థులు, యువతకు క్రీడలపై ఆసక్తి ఉన్నప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో సరైన సౌకర్యాలు లేక క్రీడలకు దూరమయ్యారు. ప్రోత్సాహమిస్తే గ్రామీణ క్రీడాకారులు ప్రతిభ చూపి రాష్ట్ర స్థాయి పోటీల్లో రాణించగలరని భావించిన ప్రభుత్వం స్పోర్ట్స్ కిట్ల పంపిణీకి శ్రీకారం చుట్టింది అని అన్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపాల్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ యువత, క్రీడాకారుల కోసం ప్రభుత్వం స్పోర్ట్స్ కిట్లు పంపిణీ చేయడం సంతోషంగా ఉన్నదనీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు అన్నారు. క్రికెట్, వాలీబాల్ తదితర క్రీడల్లో యువకులు చాలా మంది సత్తా చాటుతున్నారు. ఇప్పుడు ప్రభుత్వం అందజేసే స్పోర్ట్స్ కిట్లు క్రీడాకారులకు ప్రోత్సాహకరంగా ఉంటాయి అని అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విదుర్ కుమార్, రవీందర్ రెడ్డి, మారుతి, రామ్ కిరణ్, వరుణ్ కుమార్, ఉపాధ్యాయురాలు మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
గురువారం
21 డిసెంబరు 2023

## పోగొట్టుకున్న ఫోన్ అప్పగింత



**మానవపాడు మేజర్ న్యూస్ :** మానవపాడు మండల కేంద్రానికి చెందిన చాంద్ భాషా తన ఫోన్ ఎక్కడో పడిపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు సీఈఐఆర్ పోర్టల్‌లో వివరాలు నమోదు చేసి ఫోన్‌ను గుర్తించి బుధవారం బాధితుడికి అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సై రాము మాట్లాడుతూ ఎవరైనా వారి ఫోన్ పోగొట్టుకున్నా, దొంగతనానికి గురైనా అట్టి ఫోన్ వివరా లను సీఈఐఆర్‌లో నమోదు చేయాలన్నారు. దీని ద్వారా ఫోన్‌ను పొందే అవకా శం ఉంటుందని, ఈ అవకాశాన్ని ప్రతి ఒక్క రు సద్వినియోగం చేసుకోవాల న్నారు. ఎవరికైనా మొబైల్ ఫోన్‌లు, అనుమానిత వస్తువులు, ఇతర విలువైన వస్తువులు దొరికితే సమీప పోలీష్‌స్టేసన్‌లో అప్పగించాలన్నారు. అంతే కాని అలాంటి వస్తువులను తమ దగ్గర ఉంచడం వల్ల నేరం అని ఎస్సై తెలిపారు.

## ఇల్లు లేని మంగలి రామస్వామికి ఇల్లు కట్టించిన భూపాల్ రెడ్డి



**నవాబ్ పేట మేజర్ న్యూస్ :** గత ఎన్నికల ప్రచారంలో భాగంగా కారుకొండ గ్రామానికి చెందిన మంగలి రామస్వామి ఇల్లు లేకుండా బాత్రూంలో ఉండడం చూసిన భూపాల్ రెడ్డి తన సొంత ఖర్చులతో ఇల్లు కట్టిస్తానని మాట ఇచ్చి తన సొంత డబ్బుతో అతి కొద్ది రోజుల్లో ఇల్లు నిర్మించి ఇచ్చిన మాట ప్రకారం మాట నిలబెట్టుకుని ఇల్లు కట్టించిన భూపాల్ రెడ్డి ఈరోజు మంగలి రామస్వామికి నూతన నిర్మించి ప్రత్యేక పూజలు నిర్వహించి గృహ ప్రవేశం చేసారు. ఈ సందర్భంగా భూపాల్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపిన మంగలి రామస్వామి, కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ మరియు కాంగ్రెస్ నాయకులు. రంగారెడ్డి, సురేష్ గౌడ్, పోలీస్ రాములు శేఖర్,రవి,శ్రీను, సుధాకర్ నర్సింహా రెడ్డీ, నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి పోటీలకు రిషి విద్యార్థి ఎంపిక



**మహబూబ్ నగర్ టౌన్, మేజర్ న్యూస్ :** జాతీయ స్థాయి ఎస్ జీ ఎఫ్ వాలీబాల్ అండర్ 14 పోటీలకు న్యూ రిషి హైస్కూలు విద్యార్థి ఖాజా జైనుద్దీన్ ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపల్ వి వెంకటరమణ తెలిపారు .నారాయణపేట జిల్లా కేంద్రంలో జరిగిన స్టేట్ ఛాంపియన్ షిప్ లో మహబూబ్నగర్ ఉమ్మడి జిల్లా తరపున పాల్గొన్న ఖాజా జైనుద్దీన్ సెంటర్ బ్లాకింగ్ విభాగంలో ప్రతిభ కనబరచడముతో ఆ జట్టు విజేతగా నిలిచింది .దీంతొ సెలెక్టర్లు తెలంగాణ రాష్ట్ర జట్టుకు ఎంపిక చేసినట్లు వారు తెలిపారు .ఈ నెల 22 నుండి ఒడిశా రాజధాని భువనేశ్వర్లో జరగనున్న జాతీయ స్థాయి పోటీలలో రాష్ట్రం తరపున ఖాజా జైనుద్దీన్ ఆడనున్నాడని వారు తెలిపారు .బుదవారం పాఠశాల డైరెక్టర్లు శిరీష, ప్రవీణ్, పూజిత, మోహన్రెడ్డి ,చంద్రకళ ,వెంకటయ్య, సుశాంత్, కృష్ణయ్య, ప్రిన్సిపల్ వెంకటరమణ ,పీఈ టీ విష్ణు తదితరులు విద్యార్థిని సన్మానించి శు భాకాంక్షలు తెలిపారు.

# జిల్లాస్థాయి గణిత ప్రతిభాపరీక్ష విజయవంతం




**నాగర్‌కర్నూల్, మేజర్ న్యూస్ :** స్థానిక జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల నాగర్ కర్నూల్ యందు పాఠశాల ప్రధానోపాధ్యా యులు జి.లత అధ్యక్షతన జిల్లా స్థాయి గణిత ప్రతిభా పరీక్ష నిర్వహించి బహుమ తులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా విద్యా శాఖ అధికారి , తెలం గాణ గణిత ఫోరం అధ్యక్షులు కందికొండ శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా పాల్గొనిజిల్లాలోని అన్ని మండలాల నుండి విచ్చేసిన 126 మంది విద్యా ర్థు ల లో జిల్లా స్థాయిలో విజేతలకు తెలుగు మరియు ఇంగ్లీష్ లలో విడివిడిగా ప్రథమ బహుమతి 1500, ద్వితీయ బహుమతి వెయ్యి రూపాయలు ద్వితీయ బహుమతి 500 మరియు సర్టిఫికెట్లతో అభినందించారు. కార్యక్రమంలో మిడిదొడ్డి వారి సేవ సంస్థ వారు శివశంకర్, రాధాకృష్ణ ,చంద్రశేఖర్, పరీక్షల విభాగం అధికారి రాజాశేఖర్ రావు, సైన్స్ అధికారి ఏ కృష్ణారెడ్డి, ఏ ఎం ఓ షర్ఫుద్దీన్, జి సి డి ఓ సూర్య చైతన్య, స్టాటిస్టికల్ ఆఫీసర్ మురళీధర్ రెడ్డి, ప్రిన్సిపాల్ సురేందర్ రెడ్డి గణిత ఫోరం ప్రధాన కార్యదర్శి డి శ్రీకాంత్ , ఆర్థిక కార్యదర్శి శోభన్ బాబు, గౌరవ అధ్యక్షులు ఏ పని కుమార్, టాలెంట్ టెస్ట్ కన్వీనర్ గంగాపురం శ్రీనివాస్, బి రవికుమార్, డి.సత్యనారాయణ రెడ్డ , సాయి శంకర్ , కొత్త శ్రీధర్ రావు, పి శంకర్, వనజ, సంధ్య, ప్రకాష్, శ్రీనివాసులు, వెంకటేష్ మరియు జిల్లా నుండి గణిత ఉపాధ్యాయులు 80 మంది పాల్గొన్నారు. శ్రీనివాస రామానుజన్ జయంతి పురస్కరించుకొని ఎస్ సి ఈ ఆర్ టీ వారు నిర్వహించు సెమినార్‌కు జిల్లా నుండి కందికొండ శ్రీనివాస్ ఏ వనజ సంధ్యారాణి మరియు మాంకాళి ప్రకాష్ ఎంపిక చేయాలని తెలియజేస్తూ సన్మానించారు. విద్యాశాఖ అధికారి ఈ సంవత్సరం తెలంగాణ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన లక్ష్మణరావు కందికొండ శ్రీనివాస్ లను. సన్మానించారు. విజేతలు ఇంగ్లీష్ విభాగం ప్రథమ బహుమతి సిహెచ్ హరిత జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చారగొండ ,ద్వితీయ బి కిరణ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చారగొండ, హర్షవర్ధన్ సాగర్ తృతీయ బహుమతి ఎం జె పి స్కూల్ సింగోటం. తెలుగు మీడియం ఆర్ జస్వంత్ ప్రథమ బహుమతి జెడ్పిహెచ్ఎస్ ఆలేరు, ద్వితీయ బహుమతి పి గణేష్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తుమ్మన్ పేట్, తృతీయ డి. శివాని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికల కల్వకుర్తి తదితరులు పాల్గొన్నారు.

## కులవివక్షత పై నిందితులకు శిక్షపడేల దర్యాప్తును పూర్తిచేయాలి

### - పోలీస్‌శాఖకు తెలంగాణ లోకాయుక్త ఆదేశాలు

**రేవల్లి మేజర్ న్యూస్ :** కులవివక్షతకు గురై బాధితుడు పిర్యాదు చేసి ఏడాది గడుస్తున్న కేవలం ఎఫ్ ఐ ఆర్ మాత్రమే నమోదు చేసి చేతులు దులుపుకోవడం ఏంటని, ప్రశ్నిస్తూ వెంటనే నిందితులకు శిక్షపడేల దర్యాప్తును పూర్తిచేయాలని తెలంగాణ లోకాయుక్త వనపర్తి డి ఎస్ పి ఆనంత రెడ్డి ని ఆదేశించింది,ఇందుకు సంభందించిన వివరాల ప్రకారం రేవల్లి మండల కేంద్రానికి చెందిన ఎం ఏ సలాం మజాహిద్ ను అదేగ్రామానికి చెందిన ప్రస్తుత మండలపరిషత్ కో అప్షన్ ఎం డి ఖాజ, అతని అనుచరులైన ఎం డి. శాలీ, ఎం డి. సలీం లు కులావివక్ష చూపి అవమానించారని, పండుగలకు మసీదులో ప్రార్థనలు మరియు శుభాకార్యాలలో పాల్గున్న తన కుటుంభ సభ్యులను అవమానించారని, వివిధ సంఘటనలు తెలుపుతూ 2022 నవంబర్ నేలలో స్థానిక పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసినా అప్పటి ఎస్ ఐ మల్లేష్ పట్టించుకోక పోవడంతో జిల్లా ఎస్ పి, కలెక్టర్ లకు పిర్యాదుచేయగా అట్టి విచారణలో ఉమ్మడి మండల మాజీ ఎంపీపీ జానకిరాం రెడ్డి తన అనుచరలతో తలదూర్చి కేసు ముందుకు సాగకుండా చేయడంతో, పిర్యాదు దారుడు సలాం మజాహిద్ న్యాయవాది సహాయం తో వనపర్తి కోర్టులో ప్రవేటు కేసు వేసి న్యాయం చేయాలకి కోరుతూ న్యాయస్థానాన్ని , మరియు రాష్ట్ర లోకాయుక్తకు పిర్యాదు చేయడం తో రెండు నెలల క్రితం కంటితుడుపు చర్యగా ఎఫ్ ఐ ఆర్ నమోదు చెసి నెలలు గడుస్తున్నా చార్జ్ షీట్ నమోదు చేయక పోవడంతో బుధవారం కోర్టు వాయిదాలో పాల్గొన్న బాధితుడు సలాం విషయాన్నీ న్యాయస్తానం దృష్టికి తీసుకెళ్లాగా త్వరగా చార్జ్ షీట్ నమోదు చెసి నిందితులకు శిక్ష పడేలా చర్యలు తీసుకోవాలని వనపర్తి డిఎస్పి అనంతరెడ్డిని న్యాయమూర్తి ఆదేశించారు. ఈ ఆదేశం పట్ల బాధితుడు సలాం మజాహీద్ తనకు న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశాడు.

## ఇసుక అక్రమ తరలిస్తున్న వ్యక్తి పై కేసు నమోదు : ఎస్సై గురుస్వామి





**ఉప్పునుంతల, మేజర్ న్యూస్ :** అక్రమంగా ఇసుక తరలిస్తున్న వ్యక్తిపై కేసు నమోదు చేయడం జరిగిందని ఉప్పునుంతల ఎస్సై గురుస్వామి తెలిపారు వారు తెలిపిన వివరాల ప్రకారం ఉదయము 8 10 గంటలకు ఉప్పునుంతల బస్టాండ్ వద్ద విధులు నిర్వహిస్తున్నటువంటి పీసీ భాను ప్రకాష్ రెడ్డి 9814 తనతోపాటు హొంగార్డ్ రాములు అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ను పట్టుకొని చెక్ చేయగా ఎలాంటి అనుమతి పత్రాలు లేకపోవడంతో పోలీస్ స్టేషన్కు తరలించి కేసు నమోదు చేయడం జరిగిందని ఓనర్ కం డ్రైవర్ ఎండి రఫీ సన్నాఫ్ ఉస్మాన్ ఉప్పునుంతల నుంచి అచ్చంపేట వెళ్తుండగా ట్రాక్టర్ ను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేయడం జరిగిందని వారు తెలిపారు.

# తిరుమలేశుని సన్నిధిలో వైకుంఠ ఏకాదశి, వైకుంఠ ద్వాదశి పర్వదిన ప్రత్యేక కార్యక్రమాలు

## టీటీడీ ఈవో రమేష్ బాబు



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ : హిమాయత్ నగర్లోని బాలాజీ భవన్లో శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయంలో డిసెంబరు 23న వైకుంఠ ఏకాదశి, 24న వైకుంఠద్వాదశి పర్వదినాల సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తామని టీటీడీ డెప్యూటీ ఈవో శ్రీ రమేష్ బాబు తెలిపారు. బుధవారం లిబర్టీ సర్కిల్లోని టీటీడీలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆలయ ఎల్ ఎ సి సభ్యులు కొమ్మెర వెంకటరెడ్డి ,దొంతుల రాజశేఖర్ రెడ్డి ,బూరుగు హరికిషన్, త్రినాథ్ బాబులతో కలిసి ఈవో మాట్లాడారు.డిసెంబరు 23న వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని వేకువజామున 1 గంట నుండి 3 గంటల వరకు ధనుర్మాస కైంకర్యాలు, తోమాల, కొలువు, పంచాంగశ్రవణం ఏకాంతంగా నిర్వ హిస్తారన్నారు. సర్వదర్శనం ఉదయం 3.30 గంటలకు ప్రారంభమవుతుందనీ తెలిపారు.విఐపిలు, ప్రోటోకాల్ ప్రముఖులు 3 గంటలకు రిపోర్టు చేయాలనీ వెల్లడించారు. సాయంత్రం 6 నుండి 6.45 గంటల వరకు నైవేద్య విరామ సమయం ఉంటుందనీ చెప్పారు. అనంతరం 6.45 గంటల నుండి సర్వదర్శనం ప్రారంభమవనున్న నేపథ్యంలో విఐపిలు, ప్రోటోకాల్ ప్రముఖులు 6.30 గంటలకు రిపోర్టు చేయాలని వివరించారు.అదేవిధంగా డిసెంబరు 24న వైకుంఠ ద్వాదశి సందర్భంగా ఉదయం 5 నుండి 6 గంటల వరకు ధనుర్మాస కైంకర్యాలు, ఉదయం 6 నుండి 7 గంటల వరకు తోమాల, కొలువు, పంచాంగశ్రవణం నిర్వహిస్తామని ప్రకటించారు.జూబ్లీహిల్స్ శ్రీ వేంకటేశ్వరస్వామివారి ఆలయం, శ్రీ మహాగణపతి స్వామివారి ఆలయంలో కూడ 23న వైకుంఠ ఏకాదశి పర్వదినం రోజున వేకువజామున 1 గంట నుండి 3 గంటల వరకు ధనుర్మాస కైంకర్యాలు, తోమాల, కొలువు, పంచాంగశ్రవణం ఏకాంతంగా నిర్వహిస్తారు. ఉదయం 3.30 గంటలకు సర్వదర్శనం ప్రారంభమవుతుంది. విఐపిలు, ప్రోటోకాల్ ప్రముఖులు ఉదయం 3 గంటలకు రిపోర్టు చేయాలి. సాయంత్రం 4 నుండి 5 గంటల వరకు నైవేద్య విరామం ఉంటుంది. సాయంత్రం 5 గంటల నుండి సర్వదర్శనం ప్రారంభమవుతుంది. విఐపిలు, ప్రోటోకాల్ ప్రముఖులు సాయంత్రం 4.30 గంటలకు రిపోర్టు చేయాలని తెలిపారు. అనంతరం 24న వైకుంఠద్వాదశి సందర్భంగా ఉదయం 5 నుండి 6 గంటల వరకు ధనుర్మాస కైంకర్యాలు, ఉదయం 6 నుండి 7.30 గంటల వరకు తోమాల, కొలువు, పంచాంగశ్రవణం నిర్వహిస్తామన్నారు.ఈ పర్వదినాల కారణంగా డిసెంబరు 23న ఆర్జిత కళ్యాణోత్సవం సేవను టీటీడీ రద్దు చేసిందాని వెల్లడించారు. ఈ రెండు ఆలయాల్లో టీటీడీ హిందూ ధర్మప్రచార పరిషత్, అన్నమాచార్య ప్రాజెక్టుల ఆధ్వర్యంలో ఆలయంలో ఆధ్యాత్మిక, భక్తిసంగీత కార్యక్రమాలు నిర్వహిస్తామని ఈవో రమేష్ బాబు పేర్కొన్నారు.

# అధ్యయనమే నన్ను తీర్చిదిద్దింది



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :విద్వాంసులైన తండ్రి, తాతల స్ఫూర్తితో, అధ్యయనం పట్ల ఉన్న అనురక్తితో కవిగా, నాటక కర్తగా ,విశ్లేషకునిగా రూపొందినట్లు ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ వురుషోత్తమాచార్య అన్నారు. తెలంగాణ సారస్వత పరిషత్తు నిర్వహిస్తున్న కవిపండితులు, పరిశోధకుల 'నేను నా రచనలు' ప్రసంగ పరంపరలో బుధవారం ఆయన ప్రసంగించారు.వచన కవిత, పద్య కవిత్వంతో పాటు అన్నమాచార్య చరిత్రపై హరికథ రాసి స్వయంగా పలుచోట్ల గానం చేశానని తెలిపారు. చందాల కేశవ దాసు పై చేసిన పరిశోధనకు మంచి గుర్తింపు వచ్చిందని, పద్య నాటకాలకు బంగారు నందులు లభించాయని వురుషోత్తమాచార్యులు వివరించారు. సినిమా పాటల్లో సంగీత సాహిత్య విశ్లేషణ గ్రంథానికి జాతీయ చలనచిత్ర వురస్కారాల్లో జాతీయ అవార్డు లభించిందని వివరించారు. అధ్యక్షులు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి అధ్యక్షోపన్యాసం చేస్తూ డాక్టర్ వురుషోత్తమాచార్య పరిషత్తు పండిత శిక్షణ కళాశాలలో శిక్షణ పొందారని, అది తమకు గౌరవంగా భావిస్తున్నామని తెలిపారు. పరిషత్తు సాంస్కృతిక వునరుజ్జీవన కృషిలో తన వంతు పాత్రను 80 సంవత్సరాలుగా నిర్వహిస్తున్నదని అన్నారు. ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె. చెన్నయ్య స్వాగతో పన్యాసం చేశారు. ప్రాచ్యకళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ సిల్మా నాయక్ సమావేశ కర్తగా వ్యవహరించారు.

## కాలభైరవ స్వామివారి 22వ వార్షికోత్సవ వేడుకలో పాల్గొన్న బండి రమేష్



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధిలోని శ్రీ శివ పంచాయాతన సహిత శ్రీ కాలభైరవ స్వామివారి 22వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ పాల్గొని ప్రత్యేక వూజలు నిర్వహించారు. కాలభైరవుని వూజిస్తే అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని బండి రమేష్ కొనియాడారు. అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి, ఫతేనగర్ డివిజన్ కాంటెస్టెడ్ కార్పొరేటర్ కుక్కల రాజు ముదిరాజ్, మేడ్చల్ జిల్లా ఎస్సీ డిపార్ట్మెంట్ వైస్ చైర్మన్ మధు మోహన్, ఏ బ్లాక్ ఎస్సీ ప్రెసిడెంట్ బందీగా బాలనర్సింహ, మేడ్చల్ డిస్ట్రిక్ట్ ఫిషేర్మన్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల నరేందర్, బాలానగర్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రసన్న, జనరల్ సెక్రెటరీ మహేందర్, వైస్ ప్రెసిడెంట్స్ మాదరి శ్రీనివాస్, బాలరాజు ఆలయ కమిటీ పెద్దలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎంపిల సస్పెన్షన్లతో ప్రజాస్వామ్యాన్నీ ఖూనీ చేస్తున్న బిజెపి ప్రభుత్వం

**- ఆప్ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిద్ది సుధాకర్ ఆందోళన**



హిమాయత్ నగర్ , మేజర్ న్యూస్ :కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తే ,రెండు రోజుల్లో 141 ప్రతిపక్ష పార్లమెంట్ సభ్యులను సస్పెండ్ చేయడం ప్రజాస్వామ్యాన్ని ఖుని చేయడమే అని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిద్ది సుధాకర్ మండిపడ్డారు. ఈ మేరకు లిబర్టీ, ఆప్ రాష్ట్ర కార్యాలయం నుండి బుధవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో .... పార్లమెంట్ భద్రతా ఉల్లంఘనపై ప్రతిపక్ష ఎంపీలు నిలదీస్తే వారిని సస్పెండ్ చేసి , అధికార బీజేపీ ప్రభుత్వం ప్రజాస్వామ్యంపై ప్రత్యక్ష దాడితో అరాచకం సృష్టించిందని డాక్టర్ దిద్ది సుధాకర్ ఆరోపించారు. పార్లమెంట్ లోపల విధ్వంసం సృష్టించిన దోషులకు ప్రవేశ పాస్‌లపై సంతకం చేసిన బీజేపీ ఎంపీ ప్రతాప్‌సింహ పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయకుండా, నిరసన తెలిపిన ప్రతిపక్ష ఎంపిలను సస్పెండ్ చేయడం దుర్మార్గమన్నారు. మొదట, చొరబాటుదారులు పార్లమెంటుపై దాడి చేశారు. ఆ తర్వాత మోదీ ప్రభుత్వం పార్లమెంట్, ప్రజాస్వామ్యంపై దాడి చేసిందని ఆగ్రహం వ్యక్తం చేసారు. భారత రాజ్యాంగం, ప్రజాస్వామ్యంపై బీజేపీ కు ఏమాత్రం విశ్వాసంలేదని, మోడీ విపరీతమైన నియంతృత్వం ప్రశ్నించే గొంతుకలను అణిచివేసేందుకు ప్రయత్నిస్తోందని దేశ ప్రజలకు స్పష్టంగా అర్థమౌతుందని, వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో చిత్తుగా ఓడించి తరమికొడతారని డాక్టర్ దిద్ది సుధాకర్ హెచ్చరించారు.

## రవీంద్రభారతిలో ఫేక్ రిపోర్టర్స్ బెడద..

ముషీరాబాద్/మేజర్న్యూస్:రవీంద్రభారతిలో రాష్ట్ర స్థాయి/ జాతీయ/ అంతర్జాతీయ ప్రతిష్టాత్మక కార్యక్రమాలు జరుగుతాయి.వీఐపీ లు /అధికారులు/అధికార/ప్రతిపక్ష నేతలు వస్తుంటారు.ఇప్పుడు కొత్త ప్రభుత్వం. కాంగ్రెస్ అగ్ర నేతలు రవీంద్ర భారతి వస్తున్నారు.ప్రింట్ మీడియా సాధారణంగా 10/11 మంది రిపోర్టర్స్ వుంటారు.కరోనా తరువాత అంతా ఆన్లైన్ కావడం తో 3/4మంది ప్రింట్ మీడియా రెగ్యులర్ గా వస్తారు.ప్రత్యేక కార్య క్రమాలకు అప్పుడప్పుడు 4/5ఎలాక్ట్రనిక్ మీడియా రిపోర్టర్స్ వస్తారు.కానీ 2/3పేజీలు ఈ– పేపర్ పెట్టే ఆన్లైన్ పేపర్ రిపోర్టర్స్/సోషల్ మీడియా అంటూ లోగోలు పట్టుకుని వచ్చే రిపోర్టర్స్/ఎక్కడో ప్రసారాలు చేసే కేబుల్ నెట్ వర్క్ రిపోర్టర్స్..రిపోర్టర్స్ అంటూ 10/20మంది రిపోర్టర్స్ కార్య క్రమ నిర్వాహకులను/అతిథులను మనీ కోసం వెంట పడటం నిత్యం జరిగే తంతు.వీరికి అసలు జరుగుతున్న ప్రోగ్రామ్స్ వివరాలు కూడా తెలియవు.నెల రోజులు ప్రేక్షకుడికి వచ్చిన వాళ్ళు కూడా ప్రెస్ అంటూ నిర్వాహకులను ఇబ్బంది పెడుతున్నారు.గతం లో రిపోర్టర్స్ గా పనిచేసిన వారు/రిటైర్డ్ ఉద్యోగులు/ప్రైవేట్ ఉద్యోగులు.ప్రైవేట్ ఫోటో గ్రాఫర్ లు ప్రెస్స్ అని వస్తున్నారు.. ప్రెస్ పేరుతో జరిగే ఈ దోపిడీ లో నిజం గా వార్తలు రాసుకునే విలేకర్ల పరిస్థితి ఘోరంగా వుంటుంది.ఫేక్ రిపోర్టర్స్ ను కట్టడి చేయడంలో రవీంద్రభారతి అధికారులు/పోలీసులు విఫల మవుతున్నారు. పోలీసులు అప్పుడవుడు ఫేక్ రిపోర్టర్స్ పై చర్యలు తీసుకుంటున్నా శా శ్వత చర్యలు లేవు!

## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి : బండి రమేష్





కూకట్ పల్లి మేజర్ న్యూస్ :ప్రజా సమస్యల పరిష్కరించేందుకు తాను ఎప్పుడు ముందుంటానని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ అన్నారు. బుధవారం మియాపూర్ లోని తన పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ కూకట్ పల్లి ఇన్చార్జిగా నియమితులైన సందర్భంగా నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఆయనకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూకట్ పల్లి నియోజకవర్గం ఇంచార్జి బాధ్యతలు అప్పగించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.అధికారంలోకి వచ్చేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన వంతు ఎంతో కృషి చేశారని ఈ సందర్భంగా కొనియాడారు. సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో తాము పనిచేసేందుకు ఎంతో గౌరవంగా ఉందని కొనియాడారు. అనంతరం సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకురాలు ర్ష్మే వుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ర్ష్మే కేకును కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, కొప్పిశెట్టి దినేష్ కుమార్, అశోక్, రాజశేఖర్ రెడ్డి, వినయ్ ముదిరాజ్, ర్ష్మే, పఠాన్, ఇమ్రాన్, అక్బర్, నయీమ్, నరసింహ, భారతమ్మ, జ్యోతి, సీనియర్ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# ఎల్లమ్మ పండుగ..



ముషీరాబాద్/మేజర్ న్యూస్ : నగర కేంద్ర గ్రంథాలయం సికింద్రాబాద్ లో ఎల్లమ్మ పండుగలో డా.అయాచితం శ్రీధర్;కే.ప్రసన్న రామ్మూర్తి;పద్మజ;అయోధ్య పాల్గొన్నారు.

# బండి రమేష్ కలిసిన గదం రాజు



కూకట్ పల్లి మేజర్ న్యూస్ : కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ను కెపిహెచ్బి డివిజన్ నాయకులు గంధం రాజు ఆయన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బండి రమేష్ కు శాలువాతో సత్కరించి పూల బొకే అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కెపిహెచ్బి డివిజన్ ఉపాధ్యక్షుడు. డి.రంగస్వామి, పొడుగు అప్పారావు, మగుద్ద, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## దేవాదాయ శాఖ మంత్రిని కలిసిన అల్లంపూర్ పాలకమండలి



**అలంపూర్ మేజర్ న్యూస్ :** అష్టాదశ శక్తి పీఠాలలో ఐదవ శక్తిపీఠమైన శ్రీ జోగులాంబ దేవి బాలబ్రహ్మేశ్వర స్వామి ఆలయాల పాలకమండలి చైర్మన్ చిన్న కృష్ణయ్య ఈవో పురేందర్ కుమార్ ఆలయ ప్రధాన అర్చకుడు దిండిగల్ ఆనంద్ శర్మ ఆధ్వర్యంలో బుధవారం రోజు దేవాదాయ శాఖ మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన కొండ సురేఖ ను హైదరాబాద్ లో ఆమె నివాసంలో కలిశారు. జోగులాంబ అమ్మవారి బాలబ్రమేశ్వర స్వామి లను దర్శించుకోవాలని అల్లంపూర్ పాలకమండలి సభ్యులు ఆమెకు తెలిపారు. అనంతరం స్వామివారి అమ్మవారి ఫోటోలు మంత్రికి అందజేశారు. త్వరలోనే అల్లంపూర్ ఆలయాలను దర్శించుకుంటానని మంత్రి వారికి హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఆలయ పాలకమండలి సభ్యులు వెంకటనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కో ఆపరేటివ్ సొసైటీలను బలోపేతం చేయాలి

### - జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్:** జిల్లాలో కో- ఆపరేటివ్ సొసైటీలను బలోపేతం చేయాలి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ చెప్పారు. బుధవారం ఐడిఓసిలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో కో ఆపరేటివ్ సొసైటీలను బలోపేతం అంశం పై జిల్లా కలెక్టర్ అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సహకార్ సే సమృద్ధి నినాదాన్ని క్షేత్రస్థాయిలో తీసుకెళ్లి స్వయం సమృద్ధి సాధించేలా చర్యలు చేపట్టాలన్నారు. జిల్లాలో గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు సహకార సంస్థల బలుపేతానికి ప్రభుత్వాలు పెద్ద ఎత్తున కృషి చేస్తున్నాయని అన్నారు. జిల్లా కోపరేటివ్ డెవలప్ మెంట్ కమిటీ ఆధ్వర్యంలో సహకార సంఘాలను బలోపేతం చేయాలని సూచించారు. వ్యవసాయ అనుబంధ రంగాలు, పాడి, మత్స్య, సహకార సంఘాల ద్వారా స్వయం సమృద్ధి సాధించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లాలో పాల ఉత్పత్తి పెంచడానికి మేలురకమైన బర్రెలు, ఆవుల పోషణ, పునరుత్పత్తి పై రైతులకు అవగాహన సహకార కార్యక్రమాలు చేపట్టవలసిన పనులపై దృష్టి సాధించాలని అన్నారు. సహకార సంఘాల సహకారంతో స్థానిక ఉత్పత్తులను పెంచేలా క్షేత్రస్థాయిలో అమలుపరిచే ప్రత్యేకమైన ప్రణాళికలు రూపొందించి నివేదికలను అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సహకార సంఘాల ను బలోపేతం చేసి బహుళ ప్రయోజనాలు సాదించాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత గంగ్వర్, జిల్లా కో-ఆపరేటివ్ అధికారి రఘునాధ రావు, వ్యవసాయ అధికారి సుధాకర్ రెడ్డి, హార్టికల్చర్ అధికారి సురేష్, మత్స్యశాఖ అధికారి రెహమాన్, జడ్పీ సీఈవో రామ మహేశ్వర్ రెడ్డి, డిఆర్డిఏ నరసింహులు,డిపిఓ సురేష్ జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## స్టేట్ మీట్‌కు కోనపాలమూరు విద్యార్థిని




**మహబూబ్ నగర్ టౌన్, మేజర్ న్యూస్ :** ఎస్ జి ఎఫ్ రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు కోన పాలమూర్ గవర్నమెంట్ స్కూలు విద్యార్థిని హారిక ఎంపికయినట్లు పీ ఈ టీ పుష్ప తెలిపారు .గద్వాల్ లో జరిగిన డివిషనల్ స్థాయి పోటీల్లో రాణించిన హరికను ఉమ్మడి జిల్లా జట్టుకు ఎంపిక చేసినట్లు ఆమె తెలిపారు , ఈనెల 22 నుండి ఆసిఫాబాద్ జిల్లా లో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీలలో ఉమ్మడిజిల్లా తరపున హారిక పాల్గొననట్లు ఆమె తెలిపారు .విద్యార్థిని ని హెచ్ ఎం డెబోరా ,విద్యాకమిటీ సభ్యులు అభినందించారు.

# క్రషర్ మిషన్‌తో ప్రాణాలకే ప్రమాదం ఉంది

### - చౌడూర్ గ్రామ రైతులు, ప్రజలు



**నవాబ్‌పేట మేజర్ న్యూస్ :** నవాబ్ పేట మండలం పరిధిలోని చౌదూరు గ్రామ శివారులో సర్వే నంబర్ 352 లో ఏర్పాటు చేసిన క్రషర్ మిషన్ ద్వారా చుట్టూ ఉండే రైతులకు జీవరాశులకు భారీ ప్రమాదం పొంచి ఉంది అని ఆ గ్రామ చుట్టుపక్కల ఉన్న రైతులు ఉప సర్పంచ్ గ్రామ పెద్దలు ఆందోళన చెందుతున్నారు.పక్కనే పొలం ఉన్న రైతు పెంపుడు కుక్క అనుమానాస్పదంగా చనిపోయిన విషయం తెలిసుకుని అక్కడ క్రషర్ మిషన్ ఏర్పాటు దారులు ఉంచిన మైనింగ్ బ్లాస్టింగ్ అయ్యే వైరు తాకి చనిపోయింది అని అన్నారు.పెంపుడు జంతువులకే భద్రత లేనప్పుడు మనుషులకు ఎలా భద్రతనిస్తారని అన్నారు.క్రషర్ మిషన్ ద్వారా మున్ముందు ప్రజలకు అనేక రకాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటారు అని చుట్టూ ఉండే రైతులు ప్రజలు వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా గ్రామ ఉప సర్పంచ్ ఆంజనేయులు మాట్లాడుతూ అక్కడ ఏర్పాటు చేసిన క్రషర్ మిషన్ కు గ్రామ పంచాయతీ ఎలాంటి అనుమతులు మంజూరు చేయలేమని చెప్పారు.తహాశీల్దారు మాత్రం అన్ని అనుమతులు ఉన్నాయి అని చెప్పారు. దానికి సంబంధించిన పూర్తి వివరాలు ఇవ్వండి అని అడుగగా గనుల శాఖ ఏడీ విజయ్ కుమార్ ను కలిసి తీసుకోవాలని అంటున్నారు.ఏదిఏమైనా సర్పంచ్ ఈ వ్యవహారం గురించి మాట్లాడకపోవడం పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.క్రషర్ మిషన్ ఏర్పాట్లు మాత్రం చకచకా జరిగిపోతుండటంతో ఎవరి ప్రోద్బలంతో పనులు చేస్తున్నారు అనే విషయం తెలియడం లేదని గ్రామస్థులు తెలిపారు.



నా పెంపుడు కుక్క చనిపోవడానికి కారణం క్రషర్ మిషన్ ఏర్పాటు చేసిన వారిదే భాధ్యత, కుక్కకు లేని భద్రత మనుషులకు ఎలా ఉంటుంది.వెంటనే క్రషర్ మిషన్ తొలగించాలి లేనిచో ఆందోళనకు దిగుతాము.

**- రైతు మల్లేష్ యాదవ్**



గత మూడు నెలలుగా అధికారులకు ఫిర్యాదు చేయగా పట్టించుకోవడం లేదు, వెంటనే అక్కడ ఏర్పాటు చేసిన క్రషర్ మిషన్ ను తీసేయాలి లేనిచో ఆందోళనకు చేపడతాం.

**- రైతు అమరేశ్**



చౌదూరు గ్రామ శివారులో ఏర్పాటు చేసిన క్రషర్ మిషన్‌కు అన్నీ అనుమతులు ఉన్నాయి. కొందరు గ్రామస్తులు రైతులు ఈ రోజు కుక్క చనిపోయింది అని, పంటలకు హానీ కలుగుతుంది అని, క్రషర్ మిషన్ తీసేయాలి అని, ఫిర్యాదు చేశారు. కాని కుక్క చనిపోవడానికి కారణం ఏమిటి అని గిర్దావారును పంపి పంచనామా చేసి దర్యాప్తు చేపడతాం.పూర్తి స్థాయిలో మైనింగ్ అధికారులకు ఆదేశాలు జారీచేసి ఘటనకు సంబంధించిన వివరాలు త్వరలో వెల్లడిస్తాం.

**- తహాశీల్దార్ మల్లికార్జున రావు**

# ఉచిత బస్సు పథకాన్ని రద్దు చేయాలి

### - ఆటో డ్రైవర్ల కుటుంబాలు రోడ్డుపాలవుతున్నాయి




**దేవరకద్ర మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టినటువంటి మహిళలకు ఉచిత బస్సు పథకాన్ని రద్దు చేయాలని దేవరకద్ర మండల కేంద్రానికి చెందిన ఆటో డ్రైవర్లు వారి యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం నాడు. అంతరాష్ట్ర రహదారిపై ర్యాలీ నిరసనకు చేపట్టారు. ఈ సందర్భంగా తెరాస మజి మండల అధ్యక్షులు శ్రీకాంత్ యాదవ్ ఆటో యూనియన్ నాయకులు. రాము అదేవిధంగా డ్రైవర్లు మాట్లాడుతూ ప్రభుత్వం మహిళలకు ఉచితబస్సు పథకం ప్రవేశపెట్టడంతో మహిళలందరూ ఉచిత బస్సులో ప్రయాణిస్తున్నారని. దీంతో రాష్ట్రవ్యాప్తంగా ఆటో డ్రైవర్ల కుటుంబాలు రోడ్డుపాలన పడ్డాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ యొక్క పథకం ప్రవేశ పెట్టేటప్పుడు ఆటో యూనియన్ సభ్యులతో ఒకసారి చర్చించి నట్లయితే వారి సమస్యలను ప్రభుత్వానికి తెలిసేవని కావున తక్షణమే ప్రభుత్వం మా కుటుంబాలు రోడ్డుపాలన పడకుండా చూసుకోవాలని డ్రైవర్ల కుటుంబాల జీవితాల్లో వెలుగులు నింపాలని వారు అన్నారు. యధావిధిగా ఆటోలు నడిచే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నామని ఆటో యూనియన్ల తరపునుండి మేము కూడా తెలియజేయడం జరుగుతుందని వారు అన్నారు ఈ కార్యక్రమంలో దేవరకద్ర మండల ఆటో యూనియన్ డ్రైవర్లు .తెరాస.నాయకులు తదితరులు పాల్గొన్నారు.






## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



**చిన్న చింతకుంట, మేజర్ న్యూస్ :** ఉమ్మడి చిన్న చింతకుంట మండలం అప్పంపల్లి గ్రామ ము లో కటిక రమీజా మృతి చెందడంతో గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పార్థివ దేహాన్ని సందర్శించి ఘననివాళులర్పించారు దేవర కద్ర ఎమ్మెల్యే జి.మధుసూధన్ రెడ్డి ఆదేశానుసారం బాధిత కుటుంబానికి రూ 10.వేల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.అందజేసిన వారిలో మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, నాయకులు సుదర్శన్, రాఘవరెడ్డి, సీతన్న, మాధవరెడ్డి, మోహన్ కుమార్, హాజీ, ఫోటో వెంకటన్న తో పాటు తదితరులు పాల్గొన్నారు.